# యాసంగి పంట కొనుగోలు వేగవంతం చేయాలి...

రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి...
అత్యవసర పరిస్థితుల్లో గోదాములకు ధాన్యం తరలించాలి...
ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలి...
తాలు తరుగు పేరిట ఎటువంటి కోతలు పెట్టవద్దు...
ప్రభుత్వ పరిధిలో అత్యధికంగా రైస్ మిల్లులు మిల్లింగ్ చేసేలా చర్యలు...
ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి...




జగిత్యాల ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి) యాసంగి పంట కొనుగోలు వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్ లతో కలిసి ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అదనపు కలెక్టర్ బిఎస్ లత కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యాసంగి పంట 2024-25 సంవత్సరంలో 54 లక్షల 89 వేల ఎకరాలలో సాగు జరిగిందని కోటి 37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా దాదాపు 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందన్నారు రాష్ట్రంలో ఇప్పటి వరకు 2.55 లక్షల రైతుల నుంచి 19 లక్షల 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వీరికి 2 వేల 289 కోట్లు మద్దతు ధర కింద చెల్లించామని యాసంగి పంట కింద ఇప్పటి వరకు కొనుగోలు చేసిన 8 .8 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యానికి బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు మే నెలలో కొనుగోలు కేంద్రాలకు అధికంగా ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు రానున్న 15 నుంచి 20 రోజుల పాటు సజావుగా ధాన్యం కొనుగోలు చేయడం ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత అంశమన్నారు కొనుగోలు కేంద్రాల వద్ద ఎటువంటి లోటుపాట్లు ఉండటానికి వీలులేదని అన్నారు ధాన్యం కొనుగోలు అంశంలో రైతులు ధర్నా చేయాల్సిన పరిస్థితి ఎక్కడ రావద్దని మంత్రి అధికారులను ఆదేశించారు రైస్ మిల్లులకు కేటాయించే ధాన్యం విలువలో 35 శాతం మాత్రమే మనం బ్యాంక్ గ్యారెంటీ అడిగామని ఏ అంశంలో మినహాయింపులు ఇవ్వడం కుదరదని మంత్రి పేర్కొన్నారు రైస్ మిల్లర్లతో కలెక్టర్ ఉన్నతాధికారులు చర్చించాలని జిల్లాలలో అవసరమైతే గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలన్నారు రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల మెట్రిక్ టన్నుల ఇంటర్మీడియట్ గోదాముల కేటాయింపు జిల్లాల వారీగా అవసరం బట్టి మంజూరు చేయాలని మంత్రి పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులకు సూచించారు ప్రభుత్వానికి ఆర్థికంగా ఇబ్బంది ఉన్నప్పటికీ రైతులకు సమస్య రాకుండా చూసుకోవాలన్నారు రైతుల దగ్గర నుంచి మద్దతు ధర పై ధాన్యం కొనుగోలు చేయడం ప్రాధాన్యతగా అత్యవసర పరిస్థితుల్లో డిఫాల్ట్ రైస్ మిల్లర్లకు దానం కేటాయింపు చేయడానికి అనుమతులు కూడా కలెక్టర్లకు జారీ చేస్తున్నామని తెలిపారు హార్వెస్టర్ల తో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి పంట కోతల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించాలన్నారు ధాన్యం కొనుగోలుపై వివిధ రాజకీయ పక్షాలు పత్రికలు సామాజిక మాధ్యమాల ద్వారా చేస్తున్న దుష్ప్రచారాన్ని అధికారులు తిప్పి కొట్టాలని ఎక్కడైనా నిజంగానే ఇబ్బందులు ఉంటే వాటిని సత్వరమే పరిష్కరించాలని మంత్రి సూచించారు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహన్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న రైస్ మిల్లర్లు నిబంధనలు ప్రకారం నడుచుకునేలా కలెక్టర్ అదనపు కలెక్టర్లు పకడ్బందీగా పర్యవేక్షించాలని అత్యధికంగా రైస్ మిల్లులు ప్రభుత్వ పరిధిలోనే ధాన్యం ప్రాధాన్యతతో బిల్డింగ్ చేసేలా చూడాలన్నారు ధాన్యం రవాణాకు వాహనాల ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాల అన్ లోడింగ్ ఆలస్యం కాకుండా చూడాలని హమాలీల కొరత ఉండకుండా జాగ్రత్త పడాలన్నారు కొనుగోలు కేంద్రాల వద్దకు పెద్ద ఎత్తున ధాన్యం వస్తున్నప్పటికీ వేగవంతంగా కొనుగోలు చేయడంలో కొంత ఆలస్యం జరుగుతుందని వీటిని సంపూర్ణంగా నివారించాలన్నారు ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలన్నారు రైస్ మిల్లర్లు తాలు తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు ఉండాలని రైతులకు నేరుగా ఇవ్వవద్దని మనం కొనుగోలు చేసిన ధాన్యం నింపేందుకు మాత్రమే వినియోగించాలన్నారు ఈ సమావేశంలో జిల్లా మేనేజర్ జితేంద్రప్రసాద్ డీఎస్ఓ జితేందర్ రెడ్డి ఆర్డీవో మధుసూదన్ డిఆర్డిఓ రఘువరన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మే 20 న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొంటామని డిపిఓ కు సమ్మె నోటీసు



హనుమకొండ, ఏప్రిల్ 30(ఉదయం జిల్లా ప్రతినిధి) :జిల్లాలో ఉన్న గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అనుబంధ కార్మికులంతా మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొంటారని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా గౌరవ అధ్యక్షులు బొట్ల చక్రపాణి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పల్లె రాములు గబ్బెట యాకయ్యలు డిపిఓ గారికి సమ్మె నోటీస్ అందజేసి తెలియజేశారులి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....శతాబ్ద కాలంగా కార్మికవర్గం అనేక ప్రాణ త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్ లు తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. ఈ కోడ్స్ అమలు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టతరం అవుతుంది. కార్మికుల సమిష్టి బేరసారాల శక్తి నిర్వీర్యం చేయబడుతుంది. ఉద్యోగ భద్రత, ఉపాధి కోల్పోతారు. కార్మిక శాఖ కూడా నిర్వీర్యం చేయబడుతుందని కార్మిక సంఘాలు భావించాయి. దేశంలోని పరిస్థితినంతటినీ సమీక్ష చేసిన కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు, అసోసియేషన్లు బిజెపి ప్రభుత్వ ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తు మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయి. ఈ పిలుపును జిల్లాలో కూడ అమలు చేయాలని కార్మిక సంఘాలు పిలుపు నిచ్చాయి. భారత కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్ల అమలుకు వ్యతిరేకంగా, స్థానిక సంస్థల అభివృద్ధికై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మెరుగైన నిధులు కేటాయించాలని 2025 మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో తెలంగాణ రాష్ట్రంలోని 12,769 గ్రామ పంచాయితీల్లో పనిచేస్తున్న సుమారు 60,000 మంది పంచాయితీ ఉద్యోగ, కార్మికులు పాల్గొంటారని తెలియజేస్తున్నాము. ఈ సమ్మెలో జిల్లాలోని గ్రామపంచాయతీ ఉద్యోగులు కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు ఎండలు తీవ్రంగా ఉండడం వలన ఉదయం 6 గంటల నుండి 11 గంటల వరకు ఒక పూట పని చేయించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొత్తూరు ఏసుబు, ఎండి షబీర్ పాల్గొన్నారు

# వివాహ వేడుకల్లో చెన్నమనేని వికాస్ రావు



కోరుట్ల ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ తాండ్రియాల ఎక్స్ రోడ్ లో జికే ఫంక్షన్ హాల్లో భారతీయ జనతా పార్టీ మండల నాయకులు మ్యాకల రాజేష్ కోడలి వివాహ వేడుకల్లో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ వేములవాడ నియోజకవర్గ నాయకులు డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు ఈకార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ వేములవాడ నియోజకవర్గ నాయకులు డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు తో పాటు కథలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మల్యాల మారుతి భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపేల్లి గోపాల్ రెడ్డి సీనియర్ నాయకులు ఎడమల వినోద్ రెడ్డి రాచమడుగు వెంకటేశ్వర్ రావు గాంధారి శ్రీనివాస్ దయ్య లక్ష్మీనర్సయ్య నరేడ్ల రవి కాసోజీ ప్రతాప్ గట్ల అంజయ్య మల్యాల శ్రీకర్ గంగాధర్ రామ్ సింగ్ ఏజిబి నరేష్ కథలాపూర్ మహేష్ అశోక్ జగన్ గంగ మల్లయ్య మహేష్ రఘు సాయి రెడ్డి శివ రాజేష్ సాయి పాల్గొన్నారు

# 30 ఎంకెపి 01 : విజయం సాధించిన విద్యార్థులు

**10 లో జీవన్ జ్యోతి పాఠశాల హవా**




ఏప్రిల్ 30 మలకలపల్లి, (వుదయం ప్రతినిధి): మార్చి 2025, 10 వతరగతి పబ్లిక్ పరీక్షలలో ములకలపల్లి మండలంలోని జీవన్ జ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు తమ హవా చాటారు. మొత్తం 18 మంది విద్యార్థులు పరీక్షలువ్రాయగా 17 మంది విద్యార్థులు ఉత్తీర్ణత చెంది నూరు శాతం ఫలితాలను సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ ఫాథర్ జయంత్ తెలిపారు. 561 మార్కులు సాధించిన కె మణికంఠ పాఠశాల ప్రధమస్థానంలో నిలువగా, 510 మార్కులతో హిమబిందు ద్వీతీయ స్థానంలో నిలిచింది. విద్యార్థినులను పాఠశాల ఉపాధ్యాయులు అబినందించారు.

# పేదింట్లో మెరిసిన విద్యా కుసుమం.



ఖానాపురం, ఏప్రిల్ 30 వుదయం ప్రతినిధి) పదో తరగతి ఫలితాల్లో పెదింటి విద్యా కుసుమం వికసించింది అత్యధిక మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభను చూపారు. మండల కేంద్రానికి చెందిన మాజీ ప్రజాప్రతినిధి బోడ భారతిపూలు నాయక్ దంపతుల కూతురు బోడ పూజిత హన్మకొండలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో విద్యాభ్యాసం చేశారు . రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన పదో తరగతి ఫలితాల్లో 548 మార్కులు సాధించి జిల్లా స్థాయి ర్యాంకులలో నిలిచారు. దీంతో పూజితను పాఠశాల యాజమాన్యంతో పాటు కుటుంబ సభ్యులు మండల ప్రజలు అభినందించారు.

# స్వాములకు అన్నదానాన్ని నిర్వహించిన కార్పొరేటర్ మామిండ్ల రాజు



హనుమకొండ, ఏప్రిల్ 30 (వుదయం జిల్లా ప్రతినిధి) : న్యూ శాయంపేట సర్కిల్ శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ మాల ధారణ స్వాములకు 41 రోజులు నిత్య అన్నదానం నిర్వహిస్తున్న సందర్భంలో సుమారు 800 హనుమాన్ స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన లి31 డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు గారులి కార్పొరేటర్ మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కుటీరం మేనేజ్మెంట్ పాములందరికీ హనుమాన్ దీవెనలు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నానని వారు అన్నారు ఈ కార్యక్రమంలో స్వాములందరి తరుపున ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపిన శ్రీ భక్తాంజనేయ కుటీరం స్వాములు యాదగిరి శ్యామ్ మధు చిరంజీవి యాదగిరి బిక్షపతి సురేందర్ రమేష్ యామిన్ సంపత్ సురేష్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి మండల పది పలితాలు ప్రశంసనీయం

**ఎంఈఓ సీతా లక్ష్మీ**

ధర్మపురి ఏప్రిల్ 30(వుదయం విలేకరి): ధర్మపురి మండల 10వ తరగతి ఫలితాల్లో 99% ఉత్తీర్ణత సాధించడం ప్రశంశనీయమని ఎంఈఓ సీతాలక్ష్మి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మొత్తం హాజరైన విద్యార్థుల సంఖ్య 604, ఉత్తీర్ణులైన విద్యార్థుల సంఖ్య 597 అని తెలిపారు. జోనాథన్ జోసెఫ్ ఆంగ్లోవేదిక్ స్కూల్ విద్యార్థి 578,ఎర్ర అర్చన టిజి మైనారిటీ స్కూల్ విద్యార్థి 563, మందపెల్లి హర్షిత్ టిజి మోడల్ స్కూల్ మగ్గిడి 552,సాయినాథ్ జెపిహెచ్ఎస్ నక్కలపేట 550,కె.సంజన కేజిబివి ధర్మపురి 548 మార్కులు సాధించారని తెలిపారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను, మండల స్థాయి ఎస్ఎస్సి లో మెరుగైన ఉత్తీర్ణత శాతం సాధిం చడానికి కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యా యులు,పోషకులందరినీ ఎంఈవో ఎస్.సీతాలక్ష్మి అభినందిస్తూ మునుముందు కూడా ఇలాగే మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

# మద్యం సేవించి అజాగ్రత్తగా వాహనం నడిపి ఒకరి మరణానికి కారణం...

**కేసులో నిందితుడికి 10 సంవత్సరం జైలు శిక్ష 20 వేల 500 రూపాయల జరిమానా**

మేట్ పల్లి ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి) మెట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన సంకేత్ తేదీ 1 2 2022 న మధ్యాహ్నం 12 గంటల సమయంలో తన ద్విచక్ర వాహనంతో మెటపల్లి బస్ డిపో నుండి ఏకలవ్య నగర్ కు తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో ఏపి 25 టి 6877 అనే లారీ డ్రైవర్ షేక్ ఇషాక్ నిజామాబాద్ జిల్లా కి చెందిన వ్యక్తి మద్యం సేవించి అతివేగంగా అజాగ్రత్తగా నడిపి ముందు నుండి వెళ్తున్న ద్విచక్ర వాహనం పై ఉన్న సంకేత్ ను డీకొట్టగా తీవ్రగా గాయాలు అయ్యి సంఘటన స్థలంలో మరణించారు ఇట్టి విషయం గురించి మృతిడి మమ రాజశేకర్ మెటపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్ఐ సదకర్ నిందితుడి పై కేసు నమోదు చేసి విచారణ జరిపి ఛార్జ్ షీటు దాఖలు చేశారు కోర్టు కానిస్టేబుల్ రంజిత్ సిఎంఎస్ కానిస్టేబుల్ జి కిరణ్ కుమార్ లు సాక్షులను ప్రవేశపెట్టగా అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే మల్లేశం తమ వాదనలు వినిపించగా సాక్షులను విచారించిన న్యాయమూర్తి ఎస్ నారాయణ అడిషనల్ సెషన్స్ జడ్జి నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష 20 వేల 500 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు

# పదవ తరగతి ఫలితాల్లో లిటిల్ జీనియస్ హై స్కూల్ విద్యార్థుల ర్యాంకుల సునామి...










కోరుట్ల ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి) బుధవారం వేరబడిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో లిటిల్ జీనియస్ హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి ర్యాంకుల సునామీని సృష్టించారు లిటిల్ జీనియస్ హై స్కూల్ కు చెందిన విద్యార్థులు సురవేణి ఇందు 588 మార్కులు సాధించి కోరుట్ల పట్టణంలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయిలో ఆరవ ర్యాంకు సాధించడం విశేషం సురవేణి హిందువుతో పాటు పాఠశాలలోని ఇతర విద్యార్థులు కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు పరాజ్ అహ్మద్ సిద్ధికి 571 మార్కులు దొంతుల మాల్యా వర్షిత 569 మార్కులు మదీహ సయాద్ 564 మార్కులు ముక్కెర అక్షయ 558 మార్కులు జోనపలక్ 553 మార్కులు జవాయి సాహితి 550 మార్కులు సాధించగా 550 మార్కులకు పైగా సాధించిన విద్యార్థుల సంఖ్య ఏడుగురికి చేరింది లిటిల్ జీనియస్ హై స్కూల్ నుండి 90 మంది విద్యార్థులు పరీక్షకు హాజరై 90 మంది ఉత్తీర్ణత సాధించడం ద్వారా 100 శాతం ఫలితాలు నమోదు చేశారు అందులో 48 మంది విద్యార్థులు 500 కు పైగా మార్కులు సాధించి 53.3 శాతం సాధించడం గమనాభం ఇంతటి విజయాన్ని సాధించిన విద్యార్థులను దీనికి కారకులైన ఉపాధ్యాయులను వీరిని ప్రోత్సహించిన తల్లిదండ్రులను పాఠశాల కరస్పాండెంట్ బండి మహదేవ్ హై స్కూల్ ప్రిన్సిపాల్ రాధాకృష్ణ డైరెక్టర్ కొత్త రాజు అకాడమిక్ అడ్వైజర్ కటుకం శంకర్ అభినందించారు ఈ కార్యక్రమంలో ప్రైమరీ ప్రిన్సిపాల్ వినోద ప్రీ ప్రైమరీ ప్రిన్సిపాల్ కటుకం సంధ్యారాణి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# కులగణన చేపట్టాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయం హర్షణీయం

**ప్రధాని నరేంద్ర మోదకి ధన్యవాదాలు తెలిపిన బిసి మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు పుష్ప లతా**



హైదరాబాద్ ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి )బీదేశవ్యాప్త జనాభా లెక్కలతోపాటే కులగణన చేపట్టాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం పట్ల బిసి మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు ఏ . పుష్ప లతా హర్షం వ్యక్తం చేశారు. జాతి జనగణనలో సమగ్ర కులగణన చేపట్టాలని కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇది బీసీల పోరాటం ఫలితమ పేర్కొన్నారు. ఇంత గొప్ప నిర్ణయం తీసుకున్న ప్రధాని నరేంద్ర మోదకి పుష్ప లతా ధన్యవాదాలు తెలిపారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని ఏప్రిల్ 2 న ఢిల్లీలో చేసిన బీసీలు ధర్నా చేయడం, ఇందులో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పాల్గొనడం తో కేంద్రం దిగి వచ్చిందని,తెలంగాణ, బీహార్ రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర కులగణన చేపట్టడంతో కేంద్ర ప్రభుత్వం పై మరింత వత్తిడి పెరిగిందన్నారు. సామాజిక రిజర్వేషన్ల పై విధించిన 50% పరిమితిని ఎత్తివేయాలని, తెలంగాణలో 42% రెజర్వేషన్ అమలు చేయాలని అలాగే మాహిళా బిల్లులో బిసి మహిళలక 50 శాతం రెజర్వేషన్ కల్పించాలని,కేంద్ర లో బిసి లకు ప్రత్యేక మంత్రిత్వపు శాఖ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# ఎస్ ఎస్ సి లో మండలంలో ప్రధమ ర్యాంకు సాధించిన జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థి సిహెచ్ శర్వాణి.




ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం. ప్రధానోపాధ్యాయులు పోడెం కాంతారావు.

నర్సంపేట ఏప్రిల్ 30. వుదయం ప్రతినిధి నర్సంపేట పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల యందు సిహెచ్ శర్వాణి తండ్రి నాగరాజు, తల్లి పద్మా. 553 మార్కుల తో ఉత్తీర్ణత పొందారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోడెం కాంతారావు తెలిపారు. వారు మాట్లాడుతూ నర్సంపేట డివిజన్ యందు నర్సంపేట మండలం 12 ఉన్నత పాఠశాలలు ఉండగా మా యొక్క విద్యార్థిని మండలంలో నే ప్రథమ స్థానం సంపాదించడం మాకెంతో సంతోషంగా ఉందని నిష్టా నిబద్ధత చదువుకుంటే విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదుగుతారని పిల్లలకి క్రమశిక్షణ ముఖ్యమని తెలియజేశారు. తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తెచ్చేది వారి పిల్లలే అని తెలిపారు. మా పాఠశాల యందు 78 మంది విద్యార్థులు బాలురు బాలికలు ఉండగా 72 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షల యందు ఉత్తీర్ణత పొందడం అన్ని పాఠశాలల కంటే మా పాఠశాలకు ఎక్కువ మార్కులతో మా విద్యార్థిని ఉత్తీర్ణులు కావడం మా పాఠశాలకు గర్వకారణం అని తెలిపారు. ఇట్టి ఫలితాలకు విద్యార్థి విద్యార్థులకు విద్యాబోధన యందు సహకరించిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ విద్యాలయంలో అధ్యాపకులు ఎన్నో పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ఉద్యోగం పొందుతారని మీ పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రధానోపాధ్యాయులు పోడెం కాంతారావు తెలియజేశారు.

# కోల్‌కతాలో భారీ అగ్ని ప్రమాదం.. 15 మంది సజీవదహనం

కోల్‌కతా ఏప్రిల్ 30 : పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కోల్‌కతాలో మంగళవారం రాత్రి భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. మెచుపట్టి ప్రాంతంలో రితురాజ్ హెూటల్‌లో భారీ ఎత్తున మంటలు చెలరేగడంతో 15 మంది సజీవదహనమయ్యారు. చాలా మంది భవనంలో చిక్కుకున్నట్టు సమాచారం. స్థానికుల సమాచారం మేరకు అగ్నిమాపక యంత్రాలు ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చాయి. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని స్థానిక మీడియా వెల్లడించింది.